# 31- ఇస్తిఖార నమాజ్

عن جابر رضي الله عنه قال: **كان رسول الله ﷺ يعلّمنا الاستخارة في الأمور كلّها كالسورة من القرآن، يقول:إذا همّ أحدكم بالأمر فليركع ركعتين من غير الفريضة، ثم ليقل: ((اللهمَّ إِنِّي أَسْتَخِيرُكَ بِعِلْمِكَ وَأَسْتَقْدِرُكَ بِقُدْرَتِكَ وَأَسْأَلُكَ مِنْ فَضْلِكَ الْعَظِيمَ، فَإِنَّكَ تَعْلَمُ وَلاَ أَعْلَمُ وَأَنْتَ عَلاَّمُ الْغُيُوبِ، اَللَّهُمَّ إِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هّذَا الأَمْرَ خَيْرٌ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةِ أَمْرِي . أو قال : عَاجِلِ أَمْرِي وَآجِلِهِ . فَاقْدُرْهُ لِي وَيَسِّرْهُ لِي، فَإِنْ كُنْتَ تَعْلَمُ أَنَّ هَذَا الأَمْرَ شَرٌّ لِي فِي دِينِي وَمَعَاشِي وَعَاقِبَةَ أَمْرِي . أو قال: عاجل أمري وآجله . فَاصْرِفْهُ عَنِّي وَاصْرِفْنِي عَنْهُ وَاقْدُرْ لِيَ الْخَيْرَ حَيْثُ كَانَ ثُمَّ رَضِّنِي بِهِ، قال ويسمِّي حاجته.**

జాబిర్ రజియల్లాహు అన్హు కథనం ఇలా ఉంది: మాకు ప్రవక్త ﷺ ఖుర్ఆన్ 'సూర' నేర్పించినట్లే అన్ని కార్యాలలో మేము 'ఇస్తిఖార' చేయాలని బోధించేవారు. వారు ఇలా చెప్పేవారు: **"మీలో ఎవరయినా ఏదైనా కార్యం చేయదలచినప్పుడు ఫర్జ్ నమాజును గాక (నఫిల్) రెండు రకాతులు చేసి, ఇలా దుఆ చెయ్యాలి: అల్లాహుమ్మ ఇన్నీ అస్తఖీరుక బి ఇల్మిక వ అస్తఖ్

**దిరుక బి ఖుద్రతిక వ అస్అలుక మిన్ ఫజ్ లికల్ అజీం. ఫఇన్నక తఅలము వలా అఅలము వఅన్ త అల్లాముల్ గుయూబ్. అల్లహుమ్మ ఇన్ కుంత తఅలము అన్న హాజల్ అమ్ర ఖైరున్ లీ ఫీ దీనీ వ మఆషీ వఆఖిబతి అమ్రీ –అవ్ ఖాల ఆజిలి అమ్రీ – వ ఆజిలిహి ఫఖ్ దుర్ హు లీ వయస్సిర్ హు లీ, ఫఇన్ కుంత తఅలము అన్న హాజల్ అమ్ర షర్రున్ లీ ఫీ దీనీ వ మఆషీ వ ఆఖిబతి అమ్రీ – అవ్ ఖాల ఆజిలి అమ్రీ– వ ఆజిలిహి ఫస్రిఫ్ హు అన్నీ వస్రిఫ్ నీ అన్హు వఖ్ దుర్ లియల్ ఖైర హైసు కాన సుమ్మ రజ్జినీ బిహీ.** (భావం: ఓ అల్లాహ్ నీ జ్ఞానోదయ సహకారం కొరకు నిరీక్షిస్తున్నాను. నీ దివ్య సహకారం తో నాకు శక్తిని ప్రసాదించు. నీ గొప్ప దయ నాకు అనుగ్రహించవలసినదిగా నేను నిన్నే వేడుకుంటున్నాను. నిశ్చయంగా నీవే శక్తి సామంతుడవు. నేను శక్తి హీనుడను. సర్వం తెలిసిన అమోఘ జ్ఞానివి నీవే. నేనించుక జ్ఞానిని, ఓ అల్లాహ్ నేను చేయదలపెట్టిన ఈ పని, నా గురించి, నా మతం గురించి, నా చివరి జీవితం గురించి, ఇహపరములను గురించి మంచిదై యుంటే నీ దయా కరుణలతో దాన్ని నా గురించి సులువు చేయుము. ఒక వేళ నేను చేయదలపెట్టిన ఈ కార్యం నా గురించి, నా చివరి జీవితం గురించి, ఇహపరాలను గురించి మంచిది కాకున్నచో వెంటనే నీ దయా కరుణలతో ఈ పని నుండి నన్ను తప్పించి కాపాడుము. చెడును దూరపరచి మంచిని ప్రసాదించి, నేను దానితో సంతోషపడుటకు దయ చేయుము). తన కార్యమేమిటో దాని పేరు "అన్న హాజల్ అమ్ర" అన్న చోట చెప్పాలి. (బుఖారిః 6382).

## విశేషాలుః

1- విశ్వాసి ఏదైనా పని చేస్తూ దాని ఫలితార్థము తెలిసిరానప్పుడు "ఇస్తిఖార" నమాజ్ చేయుట అభిలషణీయం.

2- పని చేసే దృఢ నిశ్చయానికొచ్చే ముందు, ఇది అన్ని కార్యాల్లోనూ చేయవచ్చును.